IC 38

1.భీమా చరిత్ర

2.పిర్యాదుల పరిష్కార విభాగము

3.భీమా ఉత్పత్తులు

4.భీమా ఏజెంట్

5.హెల్త్ ఇన్సూరెన్స్

RAVI KUMAR GUDA

భీమా చరిత్ర

HISTORY OF INSURANCE (ఇన్సూరెన్స్ చరిత్ర)

- భారత దేశములో పెట్టిన మొదటి ఇన్సూరెన్స్ కంపెనీ – **(1818)**
  ఓరియంటల్ లైఫ్ ఇన్సూరెన్స్

- భారత దేశపు మొట్టమొదటి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ – **(1870)**
  బాంబే మ్యూచువల్ అష్యూరెన్స్ సొసైటీ

- భారత దేశపు మొట్టమొదటి నాన్ -లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ –
  ట్రైటాస్ ఇన్సూరెన్స్ కంపెనీ

- భారత దేశపు పురాతమయిన ఇన్సూరెన్స్ కంపెనీ –
  నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్

జీవిత భీమా ను జాతీయం చేసిన సంవత్సరం **1956** (LIC స్థాపించబడినది)

- ఇన్సూరెన్స్ ఆక్ట్ • **1936**
- భారత దేశములో జీవిత భీమా ముఖచిత్రం ఏది –లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్

IRDAI
(Insurance Regulatory and Development Authority Of India)

- జీవిత మరియు సాధారణ భీమా సంస్థలును ,ఆరోగ్య భీమా ను IRDAI నియంత్రిస్తుంది
- 1993 లో మల్హోత్రా కమిటీ ఆధారంగా నియమించబడినది
- IRDAI అంటే -ఇన్సూరెన్స్ రెగ్యులేటరి అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా
- 1999 లో IRDAI ACT ఆమోదించబడింది
- IRDAI 2000 సం. నుండి కార్యకలాపాలు ప్రారంభించింది IRDA ను 2014 లో IRDAI గా మార్చారు
- ఇన్సూరెన్స్ agents నుఎవరు నియమిస్తారు –IRDAI

- పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ .CASA AGENTS లు IRDAI పరిదిలోనికి రారు

- బ్యాంకులను నీయంత్రించేది ఏది – RBI
- స్టాక్ మార్కెట్,షేర్ మార్కెట్ ఎవరి నియంత్రణ లో వుంటాయి –SEBI

RAVI KUMAR GUDA

బీమా

(బీమా అనేది బీమాకంపెనీ కి పాలసీదారునికి మధ్య ఒప్పందం)

జీవిత బీమా

- ✓ ఇవి **అష్యూరెన్స్ కాంట్రాక్ట్** లు లేదా **విలువయిన ఒప్పందాలు**
- ✓ ఇది **మానవ జీవిత విలువ (HLV)**ఆధారపడి వుంటుంది.
- ✓ ఇది **హెబానోర్** ప్రవేశపెట్టాడు

సాధారణ బీమా

ఇది **ఇండెమినీటి కాంట్రాక్ట్** లు లేదా **నష్టపరిహార ఒప్పందాలు**

దీనిలో 4 అంశాలు వుంటాయి 1) ఆస్తి 2) పాలసీ దారుడు లేదా చేయబడ్డ రిస్కు, 3) సమీకరణ సిద్ధాంతం (పూలింగ్)4) కాంట్రాక్ట్ లేదా ఒప్పందం

**భీమా ముఖ్య సూత్రం : కొద్ది మందికి వచ్చే నష్టాన్ని అనేకమంది కి పంచడం

ఆర్థిక ప్రణాళికను సాధ్యయమయినంత తొందరా ప్రారంభించాలి

ఆర్థిక ప్రణాళికా చేయడానికి అనువయిన సమయం – మొదటి సంపాదన అందుకున్న వెంటనే

ఆర్థిక ప్రణాళికా అనేది **ప్రస్తుత మరియు భవిష్యత్తు** అవసరాలను తీర్చడానికి ఒక వ్యూహం సిద్ధం చేయడము

***ధూమపానం చేస్తే కాన్సర్ వస్తుంది .

రిస్క్ రకాలు

- చాలా తొందరగా మరణించడం
- దీర్ఘకాలము జీవించడం
- అంగవైకల్యంతో జీవించడం

ప్రమాదాలు

ఆరోగ్య విపత్తులు

వంశపరపర్యంగా వచ్చే వ్యాదులు ,ఆహారపు అలవాట్లు ,ఉభకాయం

నైతిక విపత్తులు

నైతికతను పాటించకపోవడం వలన వచ్చే ప్రమాదాలు . అల్కా హాల్ ,ధూమపానం ,లిక్కర్ మొదలగున్నవి

వృత్తి పరమయిన విపత్తులు

బొగ్గు ,బంగారం గనులలో పనిచేసేవారు,రిక్షా కార్మికులు ,రసాయన కర్మగరములో చేసేవారు

RAVI KUMAR GUDA

లక్ష్యాలు రకాలు

స్వల్పకాలిక లక్ష్యాలు

LCD TV,
బైక్ కొనడం ,

మధ్యకాలిక లక్ష్యాలు

ఇల్లు కొనడం
కుటుంబ విహార యాత్రలు

దీర్ఘకాలిక లక్ష్యాలు

పిల్లల విద్య ,
పిల్లల వివాహం, పదవివిరమణ

RAVI KUMAR GUDA

ఆర్ధిక ప్రణాళికా సలహా సేవలు

1.నగదు ప్రణాళికా : ఊహించని అవసరాలకు అనుగుణంగా నగదు నిల్వలను సమకూర్చుకోవడం

2. పెట్టుబడి ప్రణాళికా : ఆస్తి కేటాయింపు వ్యూహాలను నిర్ణయించే ప్రక్రియ ,ఇది వ్యక్తిని బట్టి మారుతుంది,బ్యాంకులు,పోస్ట్ ఆఫీసులు ,బాండ్ లు ,డిబెంచర్స్ ,షేర్ లు, మ్యూచువల్ ఫండ్స్ మొదలగున్నవి

3. భీమా ప్రణాళికా : వ్యక్తులు తమ ఆర్ధిక లక్ష్యాలను చేరుకునేటప్పుడు అనుకోని ప్రమాదాలు వుంటాయి అటువంటి వాటినుండి ఆర్ధిక రక్షణను ఇస్తాయి

4. పదవి విరమణ ప్రణాళికా : పదవి విరమణ తరువాత తన అవసరాలను తీర్చుకోవడానికి ఎంచుకొనే మార్గాలు

5. ఎస్టేట్ ప్రణాళికా : ఒకరి మరణానంతరం వారి కుటుంబ సభ్యులకు ఆస్తిని అందించటం

6.పన్ను ప్రణాళికా : అధికంగా పన్ను ప్రయోజనం ఏవిధంగా పొందాలి ,ఏ మార్గాల ద్వారా పన్ను ఆదా చేయవచ్చు అనేవి మరియు sec 80c ద్వారా మొత్తం 150,000 ఆదా ,మెచూరిటీ మీద sec 10(10D)ద్వారా పన్ను మినహాయింపు వంటివి వుంటాయి

అభ్యాసకుడు (వయస్సు 20-25) : భవిష్యత్తు కోసం సిద్ధమవుతున్న దశ ,విద్యకు ఆర్థిక సహాయం చేయడానికి నిధులు అవసరం.Ex : మెడికల్ ఇంజనీరింగ్ చదుకు కొరకు పెట్టుబడి

సంపాదకుడు (25 నుండి) : ఉద్యోగం సంపాదించి తన అవసరాలకు ఖర్చు చేసి మిగిలినది భవిష్యత్తు తక్షణ అవసరాలకు పొదుపు చేయడం. Ex : హౌసింగ్ లోన్ తీసుకుని ఇల్లు కట్టడానికి/కొనడానికి పెట్టుబడి పెడతాడు

భాగస్వామి (28-30 వరకు) : ఒక వ్యక్తిని వివాహం చేసుకుని ,స్వంత కుటుంబాన్ని కలిగివుండే దశ ,స్వంత ఇల్లు ,కారు,పిల్ల భవిష్యత్తు కొరకు ప్రణాళిక

తల్లిదండ్రుల దశ (28-35 వరకు) : ఒకరు లేదా ఇద్దరు పిల్లలు కలిగి వారి ఆరోగ్యము ,విద్య గురించి

ప్రొవైడర్ (35-55 వరకు) : పిల్లలు యుక్త వయస్సు వచ్చే దశ వారి యొక్క కళాశాల విద్య ,అధిక విద్య వ్యయం Ex : వైద్య విద్య సహాయం ,పిల్లల పెళ్లి దీనిలోకి వస్తాయి

ఎంపీటీ నెస్టర్ (55-65 వరకు) : పిల్లలు తల్లిదండ్రులను వదలి వెళ్ళే దశ అంటే పిల్లలు ఉన్నత చదువులకు గాని పెళ్లి చేసుకుని వెళ్ళిపోవడం వీనిలో వుంటుంది ,ఆరోగ్య సంరక్షణ ,ఆదాయ భద్రత ,ఆర్థిక స్వాతంత్ర్యం వుండే దశ .

పదవివిరమణ ట్విలైట్ ఇయర్ (వయస్సు 60 అంతకంటే ఎక్కువ) : పని నుండి పదవి విరమణ పొందిన తరువాత పొదుపును ఖర్చు చేసే వయస్సు ఆరోగ్య సమస్యలు ,ఒంటరితనం ,ఆందోళన చెందేవయస్సు తీర్ధయాత్రలకు వెళ్ళడం ,ఒకరు ధన వంతులుగా లేదా పేద వారుగా వున్నారు అన్నది వారు చేసిన పొదుపు మీద ఆధారపడి వుంటుంది .

RAVI KUMAR GUDA

1. జీవిత బీమా ఉత్పత్తికి గల ప్రాధమిక ప్రయోజనం ఏమిటి ?-

Ans: ఒక వ్యక్తి యొక్క ఉత్పాదక సామర్ధ్యానికి గల ఆర్థిక విలువ నశించి పోకుండా భద్రతనివ్వడమే ఒక జీవిత బీమా ఉత్పత్తి వెనుక గల ప్రాధమిక ప్రయోజనం-

2. ఒక వ్యక్తి ఎస్టేట్ ప్లానింగ్ ని ఎప్పుడు చేయవలసిన అవసరం ఉంటుంది?- Ans: పదవి విరమణ చేయబోయేటప్పుడు

3 .ఈ క్రింది వాటిలో రిస్క్ బదిలీ (risk transfer) పద్ధతి ఏది ? - Ans: భీమా

4 .రిస్క్ సంభవించే అవకాశాలని తగ్గించేందుకు తీసుకునే చర్యలను ఇలా పిలుస్తారు ___ Ans: నష్టం నివారణ _

5 . సగటున ఒక్కొక్క ఇల్లు రూ.20,000, విలువ చేసే 400 ఇళ్ళు ఉండగా, ప్రతీ సంవత్సరం సగటున 4 ఇళ్ళు చొప్పున కాలిపోతూ,రూ.80,000 సామూహిక నష్టం వచ్చేది. ఈ నష్టం చేయడానికి ప్రతీ ఇంటి యజమాని ఎంత వార్షిక సహకారం వేసుకోవాలి ?- Ans: రూ.200

6 . .వినియోగదారు జీవిత కాలపు విలువ అంటే ఏమిటి ?- Ans: వినియోగదారులతో దీర్ఘకాలిక సంబంధాలు ఏర్పరచుకోవడం ద్వారా సాధించ గలిగే ఆర్థిక లాభాలు

7 . బీమా అవసరమా, కాదా అన్న చర్చకు తావే లేని సందర్భాన్ని గుర్తించండి?- Ans: థర్డ్ పార్టీ లయబిలిటికి మోటార్ బీమా

8 . కాన్సర్ తో బాధ పడుతున్న ఒక వ్యక్తి ధూమపానం చేస్తాడు. ఇక్కడ ధూమపానాన్ని ఎలా వర్ణించవచ్చు?Ans: రిస్కు

9. . రామ్ ఒక బాణా సంచా కర్మాగారం లో పనిచేస్తున్నాడు, అతను తన ఇంట్లో టపాసులను నిలువ చేస్తాడు. అతనికి ఏ రకమైన రిస్కు ఉంటుంది?- Ans: ఆర్థిక

10. బీమా కాంట్రాక్టు ఎప్పుడు ప్రారంభమవుతుంది?- Ans: మొదటి ప్రీమియం రసీదుని జారీ చేసినప్పుడు

11. బెనిఫిట్ ఇల్లస్ట్రేషన్ లో ఇవ్వబడే ఊహాజనిత వార్షిక వృద్ధి రెట్లు ఏ అథారిటీ చే నిర్ణయించబడి ఉంటాయి?- Ans: లైఫ్ ఇన్సురెన్స్ కౌన్సిల్

12. ఎలాంటి ఇన్సురబుల్ ఇంట్రెస్ట్ లేని బీమా కాంట్రాక్టు దీనికి దారి తీస్తుంది?- Ans: ఫణంగా పెట్టిన కాంట్రాక్టు

13. ఏ రకమైన పాలసీలో క్లెయిమ్ లో మాత్రమే ఉండే ఇన్సురబుల్ ఇంట్రెస్ట్ ఉంటుంది?- Ans: మారీన్ ఇన్సురెన్స్

RAVI KUMAR GUDA

పిర్యాదుల పరిష్కార విభాగము

పిర్యాదుల పరిష్కార విభాగము

IGMS సమీకృత పిర్యాదుల నిర్వహణ వ్యవస్థ

- ✓ ఆన్లైన్ లో వినియోగదారుల పిర్యాదులు నమోదుచేస్తుంది
- ✓ IRDAI కు పిర్యాదుల డాటా తెసుకుని పరిష్కరించడంలో IGMS సహాయం చేస్తుంది

Insurance ombudsman

- ✓క్లెయిమ్ తిరస్కరించిన ఒక సంవత్సరంలోపుగా Insurance ombudsman కు పిర్యాదు చేయాలి
- ✓వ్రాత పూర్వకంగా పిర్యాదుచేయాలి
- ✓Insurance ombudsman ను 2017లో IRDAI ఏర్పాటుచేయదము జరిగినది
- ✓Insurance ombudsman పరిధి 30 లక్షలు (Old 20 lakhs) (old 20 లక్షలు)
- ✓సమస్య పరిస్కరము కాకపోతే Insurance ombudsman వినియోగదారునికి అవార్డు ప్రకటిస్తుంది . అవార్డ్ అందుకున్న తరువాత 30 రోజులలో సమస్య పరిష్క రించాలి
- ✓Ombudsman కు పిర్యాదు చేయడానికి ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన పనిలేదు

వినియోగదారుల వివాదాల పరిష్కార సంస్థలు

జిల్లా కమిషన్

పరిధి 1 కోటి

(old 20 లక్షలు)

రాష్ట్ర కమిషన్

పరిధి 1 కోటి నుండి 10 కోట్లు

(old 20 లక్షలు నుండి 1 కోటి వరకు)

జాతీయ కమిషన్

పరిధి 10 కోట్లు పైన

(old కోటి పైన)

RAVI KUMAR GUDA

1. తన బీమా పాలసీకి సంబంధించి ఫిర్యాదు ఉన్న వినియోగదారు ఐ.ఆర్.డి.ఏ.ను _ ద్వారా సంప్రదించగలడు? -

Ans: I.G.M.S.(ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ మేనేజ్ మెంట్ సిస్టం)

2. రూ.20 లక్షల నుంచి 100 లక్షల దాకా విలువైన సేవలు, వస్తువులు మరియు నష్టపరిహారానికి సంబంధించిన అంశాలను విచారణకు చేపట్టే పరిధి ___ కు ఉంటుంది. ?- Ans: రాష్ట్ర కమీషన్

3. ఇన్సురెన్స్ అంబుడ్స్ మెన్ ని ఏ సమయంలోపు కలుసుకోవాలి ?- Ans: బీమా సంస్థ ద్వారా తిరస్కరించబడిన ఏడాది లోపు

4. బీమాలో విద్య మరియు పరిశోధనను అభివృద్ధి చేసేందుకు బీమా పరిశ్రమ లో ఏ అసోసియేషన్ చర్యలు తీసుకుంటుంది?-

Ans: లైఫ్ ఇన్సురెన్స్ కౌన్సిల్

5. 120 లక్షల కు వస్తువులు మరియు నష్టపరిహారానికి సంబంధించిన అంశాలను విచారణకు చేపట్టే అడికారం ఎవరిది ?-

Ans: జాతీయ కమిషన్

New syllabus : రాష్ట్ర కమీషన్

6. 20 లక్షలకు టర్మ్ ప్లాన్ తీసుకోవాలనుకున్న ఒక వ్యక్తి ఏ డి బి రైడర్ తీసుకోవలనుకున్నాడు, ఏ డి బి రైడర్ కోసం ఎంత బీమా సొమ్ము తీసుకోవాలో అతనికి ఖచ్చితంగా తెలియదు. ఈ విషయం లో మీరు చేసే సూచన ఏమిటి?- Ans: బేస్ కవర్ కి సమానమైనది

7. సంజీవ్ బీమా నిపుణుడు. ప్రోడక్ట్ కి ప్రీమియం స్థాయి లను నిర్ణయించడం లో అపార అనుభవం ఉంది, అతని ప్రొఫైల్ దేనిలాగా ఉంటుంది?- Ans: బీమా గణకుడు

భీమా ఏజెంట్

ఇన్సూరెన్స్ ఏజెంట్

- ఇన్సూరెన్స్ ఏజెంట్ ను ప్రాధమిక అండర్ రైటర్ అంటారు ,IRDAI ఏజెంట్ ను నియామిస్తుంది ,శిక్షణ ఇచ్చేదీ ఇన్సూరెన్స్ institute ఆఫ్ ఇండియా
- భీమా సంస్థ కు వినియోగదారునికి మద్యావర్తిగా వుంటాడు , భీమా కంపెనీ కి ప్రాతినిధ్యం వహిస్తాడు
- ఇన్సూరెన్స్ ఏజెంట్ sec 42 ద్వారా నియమింపబడతాడు
- ఏజెంట్ అవ్వటానికి అర్హత 10 వతరగతి
- జీవిత భీమా లేదా సాధారణ భీమా ఏజెంట్ అవ్వటానికి ట్రైనింగ్ 25 గంటలు అవ్వాలి . కాంపొజిట్ ఏజెంట్ అవ్వటానికి 35 గంటలు ట్రైనింగ్ అవ్వాలి
- కాంపొజిట్ ఏజెంట్ అంటే జీవిత భీమా మరియు సాధారణ భీమా రెండు చేసేవారు
- మధ్యవర్తిగా లైసెన్స్ ఇవ్వబడిన ఏజెంట్ నిజంగా ఎవరు?-ఇన్సురర్ తరపున పనిచేసే చట్టబద్ధ వ్యక్తి

ఏజెంట్ ప్రవర్తన నియమావళి

- ✓ అడిగినప్పుడు ఏజెంట్ గుర్తింపు కార్డ్ ను చూపించాలి ,డిమాండ్ ను బట్టి ఏజెన్సీ నియామక పత్రము చూపించాలి
- ✓ డిమాండ్ ను బట్టి కమిషన్ ను వెల్లడించాలి
- ✓ వున్న వాటిని రద్దుచేసి కొత్తవి తీసుకునే విధముగా ప్రేరేపించకూడదు
- ✓ భీమా సంస్థ ధరఖాస్తు అంగీక రించింది లేనిది తెలపాలి,
- ✓ క్లైయిమ్ కు సంభందించిన వాటిలో అవసరమయిన సహాయం చేయాలి
- ✓ Rebate ఇవ్వడము sec 41 ద్వారా నిషిద్ధము

RAVI KUMAR GUDA

వినియోగదారుల సేవలో ఏజెంట్ పాత్ర

1. **అమ్మకం :** ప్రోస్పెక్ టింగ్ ద్వారా సేల్స్ ప్రారంభమవుతుంది. ఇంటర్వ్యూ చేసి అవసరాలను గుర్తించి పరిష్కరలను సిఫార్సు చేస్తారు అభ్యంతరాలు నిర్వహించి విక్రయాన్ని ముగిస్తారు
2. **ప్రతిపాదన దశ :**
3. **అంగీకారము** :పాలసీ డాక్యుమెంట్ ను జారీ చేయడము ద్వారా సంస్థ అంగీకరాన్ని తెలియజేస్తుంది
4. **ప్రీమియం చెల్లింపులు** : ప్రీమియంలు చెల్లించడము ద్వారా భీమా కొనసాగింపు అనేది జరుగుతుంది
5. **ప్రీమియం చెల్లింపు విధానాలు** : నగదు,బ్యాంకు చెక్కలు ,డిమాండ్ డ్రాఫ్ట్ ,పే ఆర్డర్ క్రెడిట్-డెబిట్ కార్డ్ లు ,ఆన్లైన్ ఇంటర్నెట్ ద్వారా ,ఇ –బదిలీ ,నెట్ బ్యాంకింగ్
6. **ప్రీమియం రశీదు జారీ** :
7. **పాలసీ పునరుద్దరణ** : గ్రేస్ పీరియడ్ లోపల ప్రీమియం చెల్లించకపోతే పాలసీ లాప్స్ లేదా కాలం చెల్లింది అంటాము. ఇటువంటి వాటిని తిరిగి అమలులోనికి తీసుకురావడాన్ని పునరుద్దరణ అంటాము . అమలు లోనికి తెసుకురావడానికి 1. పాత బకాయిలను వడ్డీ తో సహ చెల్లించాలి .2. ఆరోగ్య దృవపత్రము సమర్పించాలి .3. అయిదు సంవత్సరములలలోపు పునరుద్దరణ చేయాలి
8. **సరెండర్ విలువ** : పాలసీ నుండి ముందుగా నిష్కమించాలని నిర్ణయించి నప్పడు పాలసీ ను మెచూరిటీ కి ముందే రద్దు చేసుకోవాలని అనుకున్నపుడు ఇచ్చే విలువ .
9. **గ్యారంటీ సరెండర్ విలువ :** irda నిభంధనల ప్రకారము రెండు సం. ప్రీమియంలు చెల్లించినప్పడు గ్యారంటీ సరెండర్ విలువ చెల్లించాలి
10. **పాలసీ మీద ఋణము** : సరెండర్ విలువలో కొంత భాగాన్ని పాలసీ మీద ఋణముగా పొందవచ్చు

11.నామినేషన్ మరియు అసైన్మెంట్

నామినేషన్

- ఇన్సూరెన్స్ ఆక్ట్ 1938,సెక్షన్ 39 ద్వారా నామినేషన్ ఏర్పడింది
- భీమా దారుడు చనిపోతే భీమా మొత్తానికి హక్కుదారుడు
- పాలసీ దారుడు బ్రతికి వున్నంత కాలం నామినీ కి ఎటువంటి హక్కు వుండదు
- నామినీ ఒకటి లేదా ఒకరి కంటే ఎక్కువ ఎంతమందినయిన పెట్టుకోవచ్చు
- నామినీ మైనర్ యినప్పడు అపాయింటీ నియమించాలి
- తల్లిదండ్రులు , భార్య /భర్త ,పిల్లలు,అన్నదమ్ములు ,అక్క చెల్లెలు మాత్రమే నామినీ గా పెట్టుకోవచ్చు

అసైన్మెంట్

- ✓ ఇన్సూరెన్స్ ఆక్ట్ 1938,సెక్షన్ 38 ద్వారా అసైన్మెంట్ ఏర్పడింది
- ✓ అసైన్మెంట్ అనేది ఒకరికి మాత్రమే చేస్తారు
- ✓ అసైన్మెంట్ అంటే పాలసీ హక్కులను బదిలీ చేయడము
- ✓ అసైన్మెంట్ చేస్తే నామినీ రద్దు అవుతుంది
- ✓ అసైన్మెంట్ లో రెండు రకములు వున్నాయి
- ✓ పూర్తి అసైన్మెంట్: ఏటివంటి షరతులు లేకుండా వుంటుంది
- ✓ షరతులతో కూడిన అసైన్మెంట్ : కొన్ని షరతులకు లోబడి వుంటుంది

RAVI KUMAR GUDA

- క్లెయిమ్ చెల్లించిన తరువాత భీమా ఒప్పందం రద్దు అవుతుంది
- క్లెయిమ్ అయిన 15 రోజుల లోపు సంబంధించిన సమాచారము ఇచ్చి పత్రములు సమర్పించాలి
- ఆత్మహత్య చేసుకుంటే భీమా తీసుకున్న సంవత్సరం లోపు అయితే ఎటువంటి క్లెయిమ్ చెల్లించరు ,ఒక సంవత్సరము దాటితే క్లెయిమ్ చెల్లిస్తారు .
- ఒక వ్యక్తి 7 సంవత్సరములు కనపడకుండా వుంటే దానిని డెత్ గా పరిగణిస్తారు
- క్లెయిమ్ చెల్లించడం లో జాప్యం జరిగితే బ్యాంక్ వడ్డీకి 2% ఎక్కువ వడ్డీతో క్లెయిమ్ మొత్తము చెల్లించాలి
- క్లెయిమ్ మొత్తమును నామిని లేదా లీగల్ హెయిర్ (చట్ట బద్ధమయిన వారసులకు) చెల్లిస్తారు

- ఆక్ట్ ఆఫ్ గాడ్ - తుఫాను, వరదలు, వరదలు మరియు భూకంపం వంటి సహజ ప్రమాదాలను "ఆక్ట్ ఆఫ్ గాడ్" ప్రమాదాలు అంటారు. . ఈ ప్రమాదాల వల్ల బీమాదారు యొక్క అనేక పాలసీలకు నష్టాలు రావచ్చు

- బీమా చట్టంలోని సెక్షన్ 45 (వివాదరహిత నియమం) భీమదారుడు ఇచ్చిన సమాచారము ,మెడికల్ చరిత్ర లో సమాచారము తప్పు అని తెలిసినట్లయితే ఆ కారణాలపై బీమా సంస్థ దావా తిరస్కరణకు వ్యతిరేకంగా పాలసీని ప్రశ్నించడానికి బీమా సంస్థకు 3 సంవత్సరాల కాల పరిమితి వుంటుంది .3 సం. ఎప్పుడయినా పాలసీ ను రద్దు పరిచే అధికారం భీమా సంస్థ కు వుంటుంది

RAVI KUMAR GUDA

క్లెయిమ్

మెచూరిటీ క్లెయిమ్

భీమా చేసిన తరువాత టర్మ్ పూర్తి అయిన తరువాత భీమా చేసిన వ్యక్తి ప్రాణాలతో వుంటే కాలపరిమితి ముగింపులో పేర్కొన్న మొత్తాన్ని భీమా దారునికి చెలిస్తారు దీనిని మెచూరిటీ క్లైమ్స్ అంటారు

సర్వైవల్ క్లెయిమ్

భీమా చేసిన తరువాత పాలసీ నిబంధనలు బట్టి పాలసీ కాలవ్యవధిలో మధ్యలో చెల్లింపులు చేస్తారు వీటిని సర్వైవల్ క్లైమ్స్

డెత్ క్లెయిమ్

పాలసీ కాల వ్యవధిలో మరణం సంభవించి నట్లయితే అప్పడు నామిని కి చెల్లించే వాటిని డెత్ క్లెయిమ్ అంటారు

శీఘ్ర క్లెయిమ్ లేదా త్వరితగతి క్లెయిమ్ (ఎర్లీ క్లెయిమ్)

- పాలసీ తీసుకున్న దగ్గర నుండి లేదా చనిపోయిన పాలసీను బ్రతికించిన దగ్గరనుండి 3 సంవత్సరముల లోపు మరణం వస్తే దానిని early claim అంటారు
- దీనికి ఎంక్వయిరీ వుంటుంది
- దీని వ్యవధి 180 రోజులు
- శవ పంచనామా రిపోర్ట్ ,వైద్యం చేసిన డాక్టర్ నివేదిక ,ప్రమాదం లో మరణిస్తే fir రిపోర్ట్ ,మరణ ధృవీకరణ పత్రము మొదలగున్నవి సమర్పించాలి .

మామోలు మరణ క్లెయిమ్ (నాన్ ఎర్లీ క్లెయిమ్)

- 3 సంవత్సరముల తరువాత అయితే నాన్ ఎర్లీ క్లెయిమ్ అంటారు
- దీనికి ఎంక్వయిరీ వుండదు
- దీని వ్యవది 30 రోజులు

***** బీమా పాలసీ ను పునరుద్దరణ (రివైవల్) చేసిన తరువాత నుండి కూడా డెత్ క్లెయిమ్ రూల్స్ అప్లై అవుతాయి

1.ఐ.ఆర్.డి.ఏ. (పాలసీదారుల ప్రయోజనాల రక్షణ) నియంత్రణలు, 2002, ప్రకారం, ఓ జీవిత బీమా పాలసీ కింద చేసే క్లెయిమ్ సంబందిత పత్రాలు, అవసరమైన వివరణలను స్వీకరించిన ___ రోజుల్లోపు చెల్లించాలి లేదా వివాదాస్పదమైనదిగా ప్రకటించాలి.- Ans: 30 రోజులు

2. ఇన్సురెన్స్ బ్రోకర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రకారం, ఇన్సురర్ కి మరియు బ్రోకర్ కి మధ్య అత్యంత సముచితమైన బంధం ఏమిటి?:- Ans: ఇన్సురెన్స్ బ్రోకర్స్ క్లయింట్ కి ప్రాతినిధ్యం వహిస్తారు మరియు బ్రోకర్ కి ఇన్సురర్ ప్రతిఫలం చెల్లిస్తారు

3. ఈ కింది స్టేట్మెంట్ లలో దేనిలో ఏజెంట్ యొక్క కమీషన్ కస్టమర్ కి తెలియజేయబడుతుంది?- Ans: యూనిట్ లింక్డ్ ప్రోడక్ట్ గురించి ప్రయోజనం ఉదాహరణ

4. బీమా ఏజెంట్లకు శిక్షణ ఇచ్చే సంస్థ?- Ans: ఇన్సురెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా

5. బీమా ఏజెంట్లకు లైసెన్సు ఇచ్చే సంస్థ?- Ans: IRDAI

6. బీమా చేసిన వ్యక్తి మరణం సందర్భంగా లబ్దిదారులందరూ సాధారణ మరణాంతర క్లెయిమ్ కోసం సమర్పించాల్సిన దస్తావేజుల జాబితా కింద ఇవ్వబడింది. ప్రమాదంలో మరణించే పరిస్థితుల్లో అదనంగా సమర్పించాల్సిన వాటిలో కింద ఉన్న వాటిలో ఏది వేరుగా ఉంటుంది ?- Ans: విచారణ నివేదిక (ఇంక్వేస్ట్ రిపోర్ట్ లేదా శవ పంచానామ)

7. మైనర్ నామిని గా వుంచి appointe ని నియమించకపోతే క్లెయిమ్ వచ్చినప్పుడు బీమా డబ్బులు ఎవరికి చెలిస్తారు ?- Ans : చట్ట బద్ధమయిన వారసులకు

8. శ్రీ శాంత్ ఒక బీమా కంపెనీ లో 15 సంవత్సరాలకు ఎండోమెంట్ పాలసీ తెసుకున్నాడు. అతను 4 సంవత్సరాలపాటు ప్రీమియం చెల్లించాడు . కానీ 5వ మరియు 6వ సంవత్సరం లో ప్రీమియం చెల్లించలేకపోయాడు. పాలసీని పునరుద్దరించవలసినదిగా అతను కంపెనీ ని ఆశ్రయించాడు. ఈ కింది ఎంపికలలో అతనికి ఏది వర్తిస్తుంది?-
Ans: విభిన్న నియమ నిబంధనలపై పాలసీ పునరుద్దరించబడవచ్చు.

భీమా ఉత్పత్తులు

RAVI KUMAR GUDA

భీమా ఉత్పత్తులు

సంప్రదాయ భీమా ఉత్పత్తులు

1. టర్మ్ ప్లాన్లు
2. హోల్ లైఫ్ ప్లాన్లు (మొత్తం జీవితకాలం భీమా ప్లాన్లు)
3. ఎండోమెంట్ ప్లాన్లు
4. మనీ బ్యాక్ ప్లాన్లు
5. పార్ మరియు నాన్ పార్ ప్లాన్లు
6. Nan participating నాన్ పార్టీసిపేటింగ్
7. పెన్షన్ ప్లాన్స్ మరియు Annuities

సంప్రదాయేతర భీమా ఉత్పత్తులు

- యునివర్సల్ లైఫ్ మరియు వేరియబుల్ లైఫ్ ,యూనిట్ లింక్డ్ ప్లాన్స్ దీనిలోవుంటాయి
- వీటిలో ఫ్లెక్సిబిలిటీ వుంటుంది
- వీటియొక్క విలువ NAV నికర ఆస్తి విలువ మీద ఆధారపడి వుంటుంది
- మరణం సంభవించినప్పడు భీమా మొత్తము లేదా ఫండ్ విలువ ఇస్తారు

1. దేనిలో మెచ్చురిటీ గా ఫండ్ క్యాపిటల్ ను చెలిస్తారు – యూనిట్ లింక్డ్ ప్లాన్స్
2. డెత్ క్లెయిమ్ గా ఫండ్ విలువ దేనిలో ఇస్తారు - యూనిట్ లింక్డ్ ప్లాన్స్

RAVI KUMAR GUDA

1. టర్మ్ ప్లాన్లు

- టర్మ్ ప్లాన్ లలో తక్కువ ధర ఎక్కువ రక్షణ
- టర్మ్ ప్లాన్ లలో పొదుపు లేదా నగదు విలువ వుండదు
- కాల వ్యవధి లో కేవలము మరణము సంభావిస్తేనే క్లెయిమ్ చెలిమపబడుతుంది
- కాల వ్యవధి చాలా తక్కువ మరియి చాలా ఎక్కువ ఎంచుకోవచ్చు
- టర్మ్ ప్లాన్ ను ఒక రైడర్ గా కూడా తీసుకోవచ్చు
- టర్మ్ ప్లాన్లలో ఋణ సదుపాయం వుండదు
- దీనిలో 3 రకములు వుంటాయి

1. కాల వ్యవధిలో భీమా మొత్తాన్ని తగ్గించుకోవడం
2. కాల వ్యవధిలో భీమా మొత్తాన్ని పెంచుకోవడం
3. కట్టిన ప్రీమియం తిరిగి ఇచ్చే టర్మ్ ప్లాన్లు

టర్మ్ ఇన్సురెన్స్ బాగా సరిపోతుంది?- గృహ రుణానికి

MRI(మార్టి గేజ్ రీ డామ్ షన్ ఇన్సూరెన్స్) : గృహ రుణానికి తగ్గుతున్న టర్మ్ భీమా

2. హోల్ లైఫ్ ప్లాన్లు(మొత్తం జీవితకాలం భీమా ప్లాన్లు)

- నిర్ణీత కాలం వరకే ప్రీమియం చెలయింపులు జరుగుతాయి . కానీ జీవితాంతం భీమా రక్షణ వుంటుంది
- టర్మ్ ప్లాన్ ల ప్రీమియంలకంటే దీని ప్రీమియం లు ఎక్కువ వుంటాయి
- ఋణ సదుపాయం వుంటుంది
- తరువాత తరానికి పొదుపు సంపద కూడబెట్టడం లో కీలక పాత్ర పోషిస్తుంది

3. ఎండోమెంట్ ప్లాన్లు

- ఎండోమెంట్ ప్లాన్లు ఎంపిక చేసుకున్న కాల వ్యవధి తరువాత ఎంపిక చేసుకున్న భీమా తో పాటుగా జమ అయిన బోనస్ ఇస్తారు . కాలవ్యవధి మధ్యలో మరణం సంభావిస్తే వాగ్దానం చేసిన మొత్తము చెలిస్తారు
- దీనిలో ఋణ సదుపాయం వుంటుంది
- పిల్లల చదువు కొరకు , పిల్లల పెళ్లి కొరకు ,ఇంటి ఋణము కొరకు ఎండోమెంట్ ప్లాన్లు తీసుకుంటారు

4. మనీ బ్యాక్ ప్లాన్లు

- .పాలసీ మొత్తములో మధ్య మధ్య లో కొంత శాతము డబ్బులు వెనక్కు వచ్చేవాటిని మనీ బ్యాక్ ప్లాన్లు అంటారు .

(5,10,15 సం. ఒకసారి 20% చెప్పున మనీ బ్యాక్ వస్తుంది చివరలో మిగిలిన 40% మరియు వడ్డీ /బోనస్ తో కలిపి ఇస్తారు ఒకవేళ్ళ 16 వ సం. లో మరణం సంభావిస్తే మనీ బ్యాక్ కు తగ్గించకుండా భీమా మొత్తము చెల్లిస్తారు .)

5. పార్ మరియు నాన్ పార్ ప్లాన్లు

- కంపెనీ యొక్క లాభాలలో పాలుపంచుకోనే వాటిని పార్
- భీమా సంస్థ లాభాలలో పాలుపంచుకొని వాటిని నాన్ పార్ అని అంటారు

6. Nan participating నాన్ పార్టీసిపెటింగ్

- నాన్ లింకేడ్ ప్లాన్స్ ,సంస్థ లాభాలలో పాలుపంచుకోలేవు మరియు ఖచ్చితమయిన (Gauranteed)హామీ ఇచ్చే బెనెఫీట్లు ,ఫిక్సెడ్ బెనెఫీట్లు

7. పెన్షన్ ప్లాన్స్ మరియు Annuities

కొంత సొమ్మును పెద్ద మొత్తములో వేసి పెన్షన్ తీసుకోవడం లేదా ప్రతీ సంవత్సరం కొంత కొంత సొమ్మును దాచి పెన్షన్ తీసుకోవడం దీనీలో రెండు విధానాలు వున్నాయి తక్షణ పెన్షన్ ప్లాన్స్(వెంటనే పెన్షన్ తీసుకుంటే) ,వాయిదా పెన్షన్ ప్లాన్స్ (కొంత కాలం తరువాత పెన్షన్ తీససుకుంటే) ఈ ప్లాన్స్ లో 3 వంతు వరకు ఏక మొత్తం గా డబ్బులు తీసుకోవచ్చు . దీనిని కమ్యుటేషన్ అంటారు

1): ఈ క్రింది వాటిలో సంప్రదాయేతర బీమా ఉత్పత్తి ఏది ? -Ans: యూనివర్సల్ లైఫ్ ఇన్సురెన్స్ (USA)

2. ULIPs విషయంలో పెట్టుబడి రిస్కును ఎవరు భరిస్తారు ?- Ans: బీమదారు

3. ఒక పాలసీ ఉపసంహరణ (policy withdrawal) అంటే ఏమిటి ?- Ans: ఆర్జిత (acquired) సరెండర్ వేల్యూ కి బదులుగా పాలసీ సరెండర్ చేయడం

4. సర్ ప్లస్ (surplus) లేదా మిగులుని క్రింది వాటిలో ఏది బాగా నిర్వచించ గలదు ?- Ans: అప్పులపై కంటే ఆస్తుల విలువ ఎక్కువ

5. మైలురాయిని చేరుకున్నప్పడు మనీ బ్యాక్ పాలసీ కింద చేసిన చెల్లింపును ఏ రకమైన క్లెయిమ్ కింద వర్గీకరిస్తారు ?- Ans: కాల వ్యవధి సర్వైవల్ క్లెయిమ్

6. శంకర్ పదేళ్ళ యూనిట్ లింక్డ్ ఇన్సురెన్స్ పాలసీని కొన్నారు. మెచ్యూరిటికి ముందే ఆయన చనిపోతే, కింది వాటిలో ఏ రకమైన పాలసీ చెల్లించ బడుతుంది ?- Ans: హామీ ఇచ్చిన సొమ్ము లేదా ఫండ్ విలువలో ఏది ఎక్కువ అయితే అది

7. రాహుల్ నేరుగా షేర్లు కలిగి ఉండటం నుంచి ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్స్ కి మారిపోయాడు. దీని ప్రభావం రిస్కు పై ఎలా ఉంటుంది?- Ans: ఎక్కువ బహుముఖత్వం

8. కస్టమర్ 5 సంవత్సరాల గ్యారంటీడ్ యాన్యుటి ఎంపికను ఎంచుకున్నారు. గ్యారంటీ వ్యవధి ముగిసిన తరువాత 5 సంవత్సరాల పాటు కస్టమర్ జీవించి వుంటే ?- Ans: తదుపరి 5 సంవత్సరాల పాటు యాన్యుటీ కొనసాగించబడుతుంది

9. తన పెట్టుబడి అవసరం కోసం, రవి తన వద్ద ఉన్న డబ్బును ఈక్విటీ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టాడు. ఈ రకమైన పెట్టుబడి నుంచి రాబడులను ?- అధిక రిస్కు

10.జీవిత బీమా ఉత్పత్తుల అన్ బండ్ లింగ్ (unbundling) దేనిని సూచిస్తుంది ? Ans:రక్షణ మరియు పొదుపుల మిశ్రమం

RAVI KUMAR GUDA

10. రాహుల్ నేరుగా షేర్లు కలిగి ఉండటం నుంచి ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్స్ కి మారిపోయాడు. దీని ప్రభావం రిస్కు పై ఎలా ఉంటుంది?- Ans: ఎక్కువ బహుముఖత్వం

11. మ్యూచువల్ ఫండ్ స్కీములను ఎవరు మెయిన్టైన్ చేస్తారు?- Ans: అసెట్ మేనేజ్మెంట్ కంపనీలు

12. డెట్ మ్యూచువల్ ఫండ్ లో పెట్టుబడి పెట్టడం లోని ఉద్దేశం ఏమిటి?- Ans: ద్రవ్యత్వం

13. మెట్యూరిటీ సమయంలో, పాలసీ అమలులో ఉండగా బీమా సొమ్ములో నాలుగో వంతు చెల్లిస్తాబడేది ఏమిటి?- Ans: మనీ బ్యాక్

14. మెచ్యూరిటీ క్లెయిమ్లు పరిష్కార ప్రక్రియలో..- Ans: మెట్యూరిటీ తేదీ కి చాల ముందుగానే కంపెనీ ఈ ప్రక్రియ చేపడుతుంది

15. బ్యాంక్ అస్యురెన్స్ అంటే ఏమిటి?- Ans: బ్యాంకుల ద్వారా బీమా పాలసీలను విక్రయించుట

16. ఏ పాలసీ కింద పాలసీదారుడు ఋణం తీసుకోవచ్చు?- Ans: ఎండోమెంట్ పాలసీలు

17 . తరఖా విడుదల (మార్టిగేజ్ రిడమ్షన్) బీమా (MRI) వెనుక గల ఉద్దేశ్యం ఏమిటి ? Ans: ఇంటి ఋణ (Home Loan) గ్రహీతలకు ఆర్థిక రక్షణ అందించడం

18. .తనఖా విముక్తి బీమా (Mortgage Redemption Insurance) ని క్రింది విధంగా వర్గీకరించవచ్చు ? Ans: తగ్గుతున్న టర్మ్ బీమా

19.. ఏబిసి ఇన్సూరెన్స్ కంపెనీ లయబిలిటీ కంటే ఆస్తులు ఎక్కువ వున్నాయి – ఏబిసి కంపెనీ మిగులులో వుంది

RAVI KUMAR GUDA

Proposal stage documentation

ప్రతిపాదన దశ డాక్యుమెంటేషన్

- ప్రపోసల్ ఫోరం : ప్రపోసర్ పేరు,చిరునామా ,ఏ టైపు ప్లాన్ ,ఏ కంపెనీ ,ఫ్యామిలీ హిస్టరీ ,మెడికల్ హిస్టరీ, ఎంత కాలానికి తీసుకుంటున్నారు , భౌతిక వాస్తవాలు,ఎంప్లాయ్ details ,బ్యాంక్ details ,నామినీ ,డిక్ల రేషన్ వుంటాయి
- Know Your Customer (KYC) Norms : KYC మార్గదర్శకాల లక్ష్యం ఆర్థిక సంస్థలను మనీలాండరింగ్ కార్యకలాపాలకు క్రిమినల్ ఎలిమెంట్స్‌ను ఉపయోగించడం నుండి నిరోధించడం.

KYC

అడ్రసు ప్రూఫ్

1. డ్రైవింగ్ లైసెన్సు ,
2. పాస్ పోర్ట్ ,
3. టెలిఫోన్ బిల్
4. కరెంట్ బిల్ ,
5. బ్యాంక్ పాస్ బుక్

Id ప్రూఫ్

1. డ్రైవింగ్ లైసెన్సు ,
2. పాస్ పోర్ట్ ,
3. పాన్ కార్డ్
4. VOTER ID

- AML గైడ్ లైన్స్ : మనీలాండరింగ్ అంటే అక్రమ డబ్బును ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడం దాని చట్టవిరుద్ధమైన మూలాన్ని దాచిపెట్టడం వలన అది చట్టబద్ధంగా సంపాదించినట్లు కనిపిస్తుంది.2002

వయస్సు నిర్ధారణ పత్రాలు

ప్రామాణిక వయస్సు నిర్ధారణ పత్రాలు

1. జనన ధృవీకరణ పత్రము
2. పాఠశాల లేదా కళాశాల ధృవ పత్రము
3. పాస్ పోర్ట్
4. పాన్ కార్డ్
5. రక్షణ శాఖ గుర్తింపు కార్డ్
6. సర్వీస్ రికార్డు
7. తగిన అధికారి జారీచేసిన పెళ్లి ధృవ పత్రము

ప్రమాణికేతర వయస్సు నిర్ధారణ పత్రాలు

1. రేషన్ కార్డ్
2. హరో స్కోప్
3. సెల్ఫ్ డిక్ల రేషన్
4. పంచాయతీ సర్టిఫికేట్

❖ ఏజెంట్ యొక్క రహస్య నివేదిక : పాలసీదారు గురించిన అన్ని భౌతిక వాస్తవాలు మరియు వివరాలు, రిస్క్ లు ,ఆదాయం ఆరోగ్యం వాటివి ఏజెంట్ అతని/ఆమె నివేదిక ద్వారా వెల్లడించాలి

❖ మెడికల్ ఎగ్జామినర్ రిపోర్టు : బీమా చేసిన వ్యక్తి వైద్యునిచే వైద్య పరీక్షలు చేయించుకోవాలి ఎత్తు, బరువు, రక్తపోటు, గుండె స్థితి మొదలైన భౌతిక లక్షణాల వివరాలు వైద్యుడు తన నివేదికలో నమోదు చేస్తాడు .

❖ నైతిక ప్రమాద నివేదిక : పాలసీ దారుని నైతిక ప్రవర్తన సరిగా లేనందు వలన రిస్క్ పెరుగు తుంది కనుక నైతిక ప్రమాద నివేదిక పరిగాణలోనికి తీసుకుంటారు

RAVI KUMAR GUDA

Policy Stage Documentation విధాన దశ డాక్యుమెంటేషన్

మొదటి ప్రీమియం దశ
పాలసీ ఒప్పందం ప్రారంభమైందనడానికి FPR సాక్ష్యం.

1. పేరు
2. చిరునామా
3. పాలసీ నెంబర్
4. పాలసీ మొత్తము
5. ప్రీమియం
6. టర్మ్
7. వాయిదా పద్దతి
8. ప్రారంభతేది
9. మెచూరిటీ
10. నామినీ

రెన్యువల్ ప్రీమియం
రెండవ సారి నుండి కట్టే ప్రీమియం ను రెన్యువల్ ప్రీమియం అంటారు

పాలసీ డాక్యుమెంట్
ఇది పాలసీ దారునికి మరియు కంపెనీ కి మధ్య ఒప్పందానికి ఆధారము

పాలసీ షెడ్యూల్

1. పేరు
2. చిరునామా
3. పాలసీ నెంబర్
4. పాలసీ మొత్తము
5. ప్రీమియం
6. టర్మ్
7. వాయిదా పద్దతి
8. ప్రారంభతేది
9. మెచూరిటీ
10. నామినీ
11. అంబుడ్స్మన్ అడ్రసు

ప్రామాణిక నిబంధనలు

1. పాలసీ షరతులు నిబంధనలు దీనిలో వుంటాయి

నిర్దిష్టా పాలసీ నిబంధనలు

1. ఇది 3 వ భాగము మరియు పాలసీ దారునికి భీమా సంస్థ కు మధ్య ప్రత్యేకమయిన ఒప్పందం
2. దీనిలో అనిగ్రహ కాలం,జప్తు చేయబడనికాలము ,lapse మొదలగున్నవి వుండును

RAVI KUMAR GUDA

గ్రేస్ పీరియడ్ : 30 రోజులు , (ప్రీమియం కట్టవలసిన తేదీ దాటినట్లయితే ఆ తేదీ నుండి కొంత సమయం అదనంగా ఇస్తారు)

1. పాలసీ లాప్స్ (మధ్యంతర ముగింపు) అంటే ఏమిటి ?- Ans: పాలసీ దారుడు పాలసీకి ప్రీమియం చెల్లింపు మాని వేయడం

2. ___ విషయంలో, ఒక కంపెనీ ప్రాథమిక బెనిఫిట్ శాతంగా బోనస్ నీ, అలాగే అప్పటికే జోడించబడిన బోనస్ లనీ ప్రకటిస్తుంది.- Ans: కాంపౌండ్ బోనస్

3. పాలసీలోని కొన్ని నియమ నిభందనలు సవరించవలసి వస్తే, దానిని _ ద్వారా సవరణ చేయవచ్చు.- Ans: ఎండార్స్ మెంట్

4. అండర్ రైటింగ్ ప్రక్రియలో ఇమిడి ఉండే అంశం ఏమంటే ___- Ans: రిస్క్ ఎంపిక, రిస్క్ ధర నిర్ణయం

5. ఇండెమ్నిటీ సిద్ధాంతం ప్రకారం, ఇన్సురెన్స్ కంపెనీ ___ చెల్లిస్తుంది.?- Ans: ఎంత నష్టపోయారో అంత ఇస్తుంది, బీమా మొత్తానికి మించకుండా

6. బీమా కంపెనీకి లో పెర్సిస్టేన్సీ రేషియో అంటే అర్థం ఏమిటి?- Ans: పెద్ద సంఖ్యలో పాలసీలు ల్యాప్స్ అవుతాయి / సరెండర్ చేయడం వలన లాభం కోల్పోతారు

7. షేర్ల అమ్మడానికి మరియు కొనడానికి ట్రేడింగ్ వేదిక అందించడం ద్వారా మధ్యవర్తి గా ఎవరు వ్యవహరిస్తారు? Ans: - బోంబే స్టాక్ ఎక్స్చేంజ్

6 . కీమేన్ (keymen) బీమా పాలసీ క్రింద బీమా మొత్తం (Sum Assured) సాధారణంగా ఈ క్రింది వాటితో లింక్ అయి ఉంటుంది ? – Ans: వ్యాపార లాభాకాయకత

7 .ఈ క్రింది వాటిలో ఏ నష్టాలు కీమెన్ బీమా క్రింద కవర్ చేయబడతాయి ?- Ans: కీలకమైన వ్యక్తి పని చేయలేని పరిస్థితి ఉన్న కాలావధికి సంబంధించిన నష్టాలు

MWP ACT

MWP ACT ద్వారా పాలసీ చేస్తే దాని మీద పూర్తి హక్కు ధర్మ మండలి లేదా ట్రస్ట్ కు వుంటుంది . ట్రస్ట్ లో భార్య ,పిల్లలు వుంటారు . ఏవిధామయిన హక్కులు కోర్టు లకు గాని ఇతర ఆర్ధిక నేరాలను చూసే సంస్థ ED లకు వుండవు

1. ఒక వేళ MWP పాలసీదారుడు ఆ పాలసీ క్రింద లాభాలు స్వీకరించడానికి మరియు నిర్వహించడానికి ఒక ప్రత్యేక ధర్మకర్త (ట్రస్టీ)ని నియమించకపోతే, పాలసీ క్రింద సురక్షితం చేయబడ్డ మొత్తం ___ కి చెల్లించవలసి ఉంటుంది. (Married Women Property Act) - Ans: రాష్ట్ర అధికారిక ట్రస్టీ (Official Trustee of State)

2. ట్రస్ట్ లో ఎవరు వుంటారు?- Ans: భార్య ,పిల్లలు

3. మహేష్ అరువు తెచ్చిన పెట్టుబడిపై ఒక వ్యాపారం నడిపిస్తున్నాడు. అతడి ఆకస్మిక మరణం తరువాత, అతడికి అప్పు ఇచ్చిన వాళ్ళంతా మహేష్ ఆస్తులను కైవసం చేసుకోవడానికి చేతనైనన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రింది వాటిలో ఏ ఆస్తులను ఋణదాతలు కైవసం చేసుకోలేరు ?- Ans: MWP చట్టం1974 , సెక్షన్ 6 క్రింద కొనుగోలు చేసిన జీవిత బీమా పాలసీ

RAVI KUMAR GUDA

హెల్త్ ఇన్సూరెన్స్

- వినియోగదారుడి హాస్పిటల్ ఖర్చులను చెల్లించుట కొరకు తీసుకొనే వాటిని హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్స్ అంటారు

హెల్త్ ఇన్సూరెన్స్

వ్యక్తిగత ఆరోగ్య భీమా

భీమా ఒక వ్యక్తి మాత్రమే వుంటుంది

కుటుంబ ఆరోగ్య భీమా family floater

కుటుంబ ఆరోగ్య భీమా లో భార్య,భర్త , పిల్లలు ,తల్లిదండ్రులు కవర్ అవుతారు ,దీనినిలో భీమా మొత్తము ను అందరూ ఉపయోగించుకోవచ్చు ,

***కుటుంబ ఫ్లోటర్ పాలసీ కింద కవర్ కానివారెవరు ?- మేనమామ

➢ **హాస్పిటల్ కు క్రింది అర్హతలు వుండాలి (హెల్త్ ఇన్సూరెన్స్ లో క్లెయిమ్ జరగాలి అంటే)**

✓ 10 లేదా 15 పడకలు వుండాలి

✓ మంచి అర్హత వున్న డాక్టర్ లు ,మంచి శిక్షణ పొందిన నర్స్ వుండాలి

✓ రికార్డు లు నిర్వహించాలి

✓ అత్యవసర చికిత్స సదుపాయాలు వుండలు (ICU)

➢ హెల్త్ ఇన్సూరెన్స్ ధరఖాస్తులో మెడికల్ క్వశ్చన్‌పర్ (medical questionare) ఇవ్వవలసి వుంటుంది .

➢ కుటుంబ ఆరోగ్య భీమా లో భార్య,భర్త , పిల్లలు ,తల్లిదండ్రులు కవర్ అవుతారు ,దీనినిలో భీమా మొత్తము ను అందరూ ఉపయోగించుకోవచ్చు ,

➢ పోర్టబిలిటీ : ఒక భీమా సంస్థ నుండి మరొక సంస్థ కు పాలసీ ను మార్చుకోవటం

➢ నెట్వర్క్ హాస్పిటల్ : నగదు రహిత సేవలను ఆడించడానికి ఎంపిక చేయబడిన హాస్పిటల్

➢ హెల్త్ పాలసీ లకు అనుగ్రహ అవధి 15 రోజులు

➢ హాస్పిటల్ లో 24 గంటలు దాటివుంటే మాత్రమే చెలిస్తారు

RAVI KUMAR GUDA

ఆరోగ్య కారకాలు

జీవన శైలి కారకాలు
ప్రస్తుతము వున్న జీవన విధానము, ఆహారపు అలవాట్లు వలన వచ్చేవి

పర్యావరణ కారకాలు
పర్యావరణ కారణంగా వచ్చే మలేరియా ,డెంగ్యూ ,మశూచి ,కరోన వంటివి

జన్యు కారకం
పూర్వీకులనుండి సంక్రమించే జన్యుసంబంధమయిన వ్యాధులు

ఆరోగ్య సంరక్షణ రకాలు

ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ
అనారోగ్యం కోసం రోగి ముందుగా సంప్రదించే వైద్యులు, నర్సులు చిన్న క్లినిక్‌లు

ద్వితీయ ఆరోగ్య సంరక్షణ
రోగితో సాధారణంగా మొదటి పరిచయం లేని నిపుణులు మరియు ఇతర ఆరోగ్య నిపుణులు. ఇన్-పేషెంట్‌గా, ఇంటెన్సివ్‌తో సహా సంరక్షణ సేవలు, అంబులెన్స్ సౌకర్యాలు, పాథాలజీ, డయాగ్నస్టిక్ మరియు ఇతర సంబంధితమైనవి వైద్య సేవలు దీనిలో వుంటాయి

తృతీయ ఆరోగ్య సంరక్షణ
ప్రత్యేక సంప్రదింపుల ఆరోగ్య సంరక్షణ, సాధారణంగా ఇన్‌పేషెంట్‌ల కోసం మరియు ప్రైమరీ/సెకండరీ కేర్ ప్రొవైడర్ల నుండి రిఫెరల్ మీద వస్తారు. అధునాతన వైద్య ద్వితీయ ఆరోగ్య సంరక్షణ పరిధికి మించిన సౌకర్యాలు మరియు వైద్య నిపుణులు ప్రొవైడర్లు దీనిలో వుంటాయి . ఆంకాలజీ (క్యాన్సర్ చికిత్స), అవయవ మార్పిడి సౌకర్యాలు, అధిక ప్రమాదం గర్భధారణ నిపుణులు మొదలైనవి.

యాడ్ ఆన్ కవర్

- **ప్రసూతి కవర్** : ముందుగా వున్న ఆరోగ్య పాలసీ లలో ప్రసూతి కవర్ వుండేది కాదు ఎప్పుడు కొన్ని కంపెనీ లు దీనిని కూడా అదిస్తున్నాయి
- **CIR క్రిటికల్ ఇల్ నెస్ రైడర్** : అతి భయాంకరమయిన వ్యాధులు దీనిలోనికి వస్తాయి ,దీని ట్రామ కవర్ అనికూడా అంటారు
- **బీమా మొత్తం పునరుద్ధరణ** : క్లెయిమ్ పేమెంట్ జరిగిన తరువాత భీమా మొత్తము తగ్గించబడు తుంది ఇటువంటి పరిస్థితులలో ప్రీమియం ఎక్కువ చెల్లించి తిరిగి పాత లిమిట్ ను పొందుట .
- **AYUSH కవర్** : ఆయుర్వేదం,యోగా, యునాని,సిద్ధ , హోమియోపతి కొన్ని పాలసీ లు మాత్రమే AYUSH ను కవర్ చేస్తున్నాయి

ఆరోగ్య సంజీవని: కోవిడ్ 19 తరువాత IRDAI అన్నీ ఇన్సూరెన్స్ కంపెనీ లని ఆరోగ్య సంజీవని అందించమని కోరింది . ఇది individual policy లేదా family floater గా ఇస్తున్నాయి .

RAVI KUMAR GUDA

కొ-పేమెంట్ (CO-PAY):హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ లలో భీమా చేసిన వ్యక్తి భీమా మొత్తములో కొంత శాతము వరకు భరించాల్సి వుంటుంది . మొత్తము భీమా మొత్తములో తగ్గించరు . అవసరము లేకుండా హాస్పిటల్ లో చెరదాన్ని నివారించడం కోసం IRDAI ప్రవేశపెట్టిన విధానము (హాస్పిటల్ ఖర్చులు 20,000 అయితే దీనిలో 10% అంటే 2000 భీమా దారుడు భరించాలి)

నిరీక్షణ కాలము: సాదారణంగా వెయిటింగ్ వ్యవధి 30 రోజులు ,కానీ ముందుగా ఏమయినా వ్యాధులువుంటే 48 నెలలు లేదా 4 సం. నిరీక్షణ కాలము ,ఆక్సిడెంట్ అయితే ఇది వర్తించదు .

Top-up : దీని ద్వారా భీమా కవరేజ్ పెంచుకోవచ్చు

కాంబి ఉత్పత్తులు : జీవిత భీమా ,ఆరోగ్య భీమా రెండు కలిపి ఒకే దానిలో వుంటే వాటిని కాంబి ఉత్పత్తులు అంటారు
ట్రావెల్ పాలసీ /ఓవర్ సీస్ మెడిక్లెమ్ : విదేశాలలో కవరేజ్ కోసం ,ప్రయాణాలలో వీటిని తీసుకుంటారు
హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయిన 15 రోజులలోపు క్లెయిమ్ పేపర్ లు సమర్పించాలి

మలాస్ : పాలసీ క్లెయిమ్ చాలా ఎక్కువగా వుంటే పునరుద్దరణ సమయములో ప్రీమియం ఎక్కువ లోడింగ్ వేస్తారు దీనినే మలాస్ అంటారు
బోనస్ : భీమా చేసిన వ్యక్తి హాస్పిటల్ లో చెరకపోతే పాలసీ వాడకపోతే, క్లెయిమ్ రహిత సంవత్సరము అయితే బోనస్ కు బదులుగా తరువాతి సంవత్సరం ప్రీమియం తగిస్తారు

రెన్యువ బులిటీ నిబంధన : భీమాదారుడు ఇచ్చిన సమాచారము తప్ప అయినప్పుడు ,మోసం చేసినప్పుడు పునరుద్దరణకు తిరస్కరించడం

TPA(Third Party Administration)

TPA పదం ___ ని సూచిస్తుంది (ఆరోగ్య బీమాకి సంబంధించి).-
థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేటర్ (Third Party Administrator)

- **TPA 2001** వ సం. నుండి ఈ వ్యాపారం లోనికి ప్రవేశించిన సేవా సంస్థలు
- **TPA** భీమా విక్రయించే అధికారము వుండదు కానీ భీమా సంస్థలకు పరిపాలన సంభండామయిన సేవలు అందిస్తాయి
- ఆరోగ్య కార్డ్ లను జారీ చేస్తాయి
- నెట్వర్క్ హాస్పిటల్ లు నగదు రహిత సదుపాయాలు అందిస్తాయి ,వీటిని అందుకోవడానికి **TPA** వీలు కలిపిస్తుంది
- కొన్ని సార్లు వినియోగదారుడు హాస్పిటల్ ఖర్చులు ముందుగా భరించి తరువాత రీయింబర్స్ కోరవచ్చు .
- ప్రీమియం లో కొంత శాతము ఫీజు రూపములో వీరికి చెల్లిస్తారు

RAVI KUMAR GUDA

హాస్పిటల్ ఖర్చులు 3 రకములు

ఆసుపత్రిలో చేరే ముందు ఖర్చులు

అత్యవసర పరిస్తితులలో ఆసుపత్రి చేరినప్పుడు కాని . ప్రణాళికాబద్ధమైన శస్త్రచికిత్స కోసం చేసే ఖర్చులు , బీమా చేయబడిన వ్యక్తి ఆసుపత్రిలో చేరడం అవసరం, ఆసుపత్రిలో చేరే ముందు ఖర్చులు వైద్యుల ఫీజు ,పరీక్షలు, మందుల రూపంలో ఉండవచ్చు, 30 రోజులకు చెల్లిస్తారు

ఆసుపత్రిలో చేరిన తర్వాత ఖర్చులు

బీమా చేసిన వ్యక్తి ఆసుపత్రిలో ఉన్న తర్వాత, డిశ్చార్జ్ అయిన వెంటనే రికవరీ మరియు ఫాలో-అప్ ఆసుపత్రి ఖర్చులు దీనిలోనికి వస్తాయి , బీమా చేయబడిన వ్యక్తి ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన తరువాత వైద్యుల ఫీజు ,పరీక్షలు, మందుల మొదలగున్నవి .60 రోజులకు చెల్లిస్తారు

ఇంటిదగ్గర వుండి వైద్యం చేయించుకున్న ఖర్చులు (డొమిసిలియరీ హాస్పిటలైజేషన్)

ఆసుపత్రులు పడకలు కాళీ లేక లేదా ఆసుపత్రికి తరలించలేని స్థితిలో ఉన్నప్పడు ఇంటిదగ్గరే వుంది చికిత్స చేయించుకుంటే ఇచ్చే ఖర్చు 3 నుండి 5 రోజులవరకు ఇస్తారు . కొన్ని వ్యాధులు ఆస్తమా, బ్రోన్కైటిస్,షుగర్ వ్యాధి మొదలగు వాటికి భీమా చేసిన వ్యక్తే భరించాలి

RAVI KUMAR GUDA

ఆరోగ్య క్లెయిమ్

నగదు రహిత క్లెయిమ్

TPA ద్వారా ముందుగా ఆమోదించబడిన నెట్వర్క్ హాస్పిటల్ నందు వైద్యం చేయించుకోవాలి. భీమా దారునికి ఎటువంటి చెల్లిపులు జరగవు

రీయంబర్స్ మెంట్

ముందుగా భీమాదారుడు ఖర్చుపెట్టుకుని తరువాత బిల్లు ఇచ్చి రీయంబర్స్ మెంట్ పొందాలి. భీమాదారునికి చెల్లింపులు జరుగుతాయి

1. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ ని ఇలా వర్ణించ వచ్చు ?- Ans: ఆరోగ్యాన్ని కోరుకునే ప్రజలు సంప్రదించే మొదటి ప్రాధాన్యత

2. ____ గా చేరిన తరువాత ఆసుపత్రిలో బీమాదారు చికిత్స తీసుకుంటాడు.- Ans: ఇన్ పేషంట్

_3.__ అంటే, బీమా కంపెనీ తన జాబితాలో ఉంచుకున్న ఆసుపత్రులు బీమాదారులకు నగదు రహిత సదుపాయం ద్వారా సేవలను అందించడా - Ans: నెట్ వర్క్ ప్రొవైడర్ (Network Provider)

4.ఆసుపత్రిలో చేరడానికి ముందు జరిగిన చికిత్సకు ఆరోగ్య బీమా పాలసీ యందు ఎన్ని రోజుల ముందు జరిగిన చికిత్సకు కవర్ చేయవచ్చు అనేది బీమా కంపెనీ బట్టి మారుతుంది. కానీ సాధారణంగా _ Ans: రోజులుగా ఉంటుంది -30 రోజులు

5.నగదు రహిత సదుపాయం అంటే క్రింది వాటిలో ఏది సరియైనది ?- Ans: పాలసీదారు ఏమీ సొమ్ము ఆసుపత్రి యందు చెల్లించరు. ఇన్సురెన్స్ కంపెనీ ఆసుపత్రికి చెల్లిస్తుంది.

6. PPN అంటే ఆరోగ్య బీమాలో ఆసుపత్రి గురించి ఏది సరియైనది ?- Ans: ప్రిఫర్డ్ ప్రొవైడర్ నెట్ వర్క్

7. హాస్పిటలులో చేరిన రోగులందరికీ హాస్పిటల్ యందు చేసిన ప్రతీ చికిత్సను వ్రాసే డాక్యుమెంట్ ఏది ?- Ans: కేసు పేపర్ (Case Sheet)

8. ___ ను సహాయ కంపెనీ ముందస్తుగా క్లెయిమ్ చెల్లించి, ప్రధాన ఇన్సురెన్సు కంపెనీ నుంచి ఆ తరువాత పొందుతుంది?- Ans: బెయిలు బాండ్ కేసులు

9. ఏ పరిస్థితులలో ఇంట్లో ఉంచి చికిత్స చేసినను, ఆరోగ్య బీమాలో చెల్లింపులు ఇస్తారు ?- Ans: హాస్పిటల్ యందు మంచములు ఖాళీలేక ఇంటి యందే వైద్యం చేయిస్తే

10.ఏ పద్ధతిలో వైద్యం చేసింది అనే దానికి ఒక కోడ్ ఉంటుంది. అది ఏది ?- Ans: CPT (Current Procedure Terminology)

11. ఈ క్రింది వాటిలో బీమా సంస్థ నడిపే ఏ బీమా పథకం, ప్రభుత్వం ద్వారా స్పాన్సర్ చేయబడదు ?- Ans: జన ఆరోగ్య బీమా

12. ఫ్యామిలీ ఫ్లోటార్ హెల్త్ ఇన్సురెన్స్ ప్లాన్ దేనిని ఎవరిని కవర్ చేస్తుంది?- Ans: కుటుంబ సభ్యులందరినీ

13. ఫ్యామిలీ ఫ్లోటార్ కవర్ ని ఏ దామాషాలో పంచుకోవచ్చు?- Ans: దామాష ఉండదు

14. ఆరోగ్య బీమా పాలసీలలో వేచి వుండే కాలం ఎందుకు ఉంటుంది?- Ans: ముందునుంచే ఉన్న జబ్బుల కారణంగా

15. నగదు రహిత సదుపాయం అంటే క్రింది వాటిలో ఏది సరియైనది ?- Ans: పాలసీదారు ఏమీ సొమ్ము ఆసుపత్రి యందు చెల్లించరు. ఇన్సురెన్స్ కంపెనీ ఆసుపత్రికి చెల్లిస్తుంది

RAVI KUMAR GUDA